క్లుప్తంగా

నెలాఖరు వరకు ఓటర్ల సర్వే


మాట్లాడుతున్న తహసీల్దార్ రఫీజాన్

బాడంగి: పారదర్శక ఓటర్ల జాబితా తయారీలో భాగంగా ఇంటింటి సర్వేను ఈ నెలాఖరు వరకు చేపట్టాలని తహసీల్దార్ అజురఫీజాన్ అన్నారు. శనివారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో బీఎల్ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చనిపోయిన ఓటర్ల తొలగింపునకు సంబంధించి వారి కుటుంబ సభ్యుల నుంచి 13,14 ఫారాలు విధిగా తీసుకోవాలన్నారు. లేనిఎడల గ్రామ పెద్దలతో తీర్మానం చేయించాలని సూచించారు. సమావేశంలో హెచ్‌డీటీ చిన్నంనాయుడు, ఎంఆర్ఐ సోమన్న, ఎన్నికల విభాగ డీటీ విజయ్, బీఎల్ఓలు పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ


పండ్లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ మురళీకృష్ణారావు, తదితరులు

బొబ్బిలి: పట్టణంలోని గొల్లపల్లిలో డాక్టర్ వైఎస్సార్ వర్ధంతి శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీకృష్ణారావు మహిళలు, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ తెర్లి సత్యారావు, తుట్ట తిరుపతి, దమ్మా అప్పచ్చి, సింహాచలం, శంకరరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం


పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న హైస్కూల్ హెచ్‌ఎం రమేష్

తెర్లాం: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని తెర్లాం హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎస్ఎస్ఎస్ రమేష్ అన్నారు. శనివారం స్థానిక ఐదో అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం కింద పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త వై. శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

8,9 తేదీలలో క్రీడా పోటీలు


మాట్లాడుతున్న ఎంఈఓ తిరుమలప్రసాద్

రామభద్రపురం: మండలంలోని ఆరికతోట ఉన్నత పాఠశాలలో ఈ నెల 8,9 తేదీలలో మండల స్థాయి క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ తిరుమలప్రసాద్ తెలిపారు. శనివారం స్థానిక ఎంఆర్సీ భవనంలో ఉన్నత పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, త్రో బాల్, అథ్లెటిక్స్, బాల్ బ్యాడ్మింటన్, రింగ్ టెన్నిస్, యగా, తదితర క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రత్నకిషోర్, శ్రీదేవి, రామినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఐడీ కార్డుల పంపిణీ


ఐడీ కార్డులు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

రాజాం సిటీ: మండలంలోని కంచరాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రాజాం రెడ్‌క్రాస్ అధ్యక్షుడు కొత్తా సాయిప్రశాంత్‌కుమార్ శనివారం ఐడీ కార్డులు పంపిణీ చేశారు. పాఠశాలలో 6 నుంచి పదో తరగతి చదువుతున్న 441 మందికి ఐడీ కార్డులు అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వీవీ వసంతకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రారంభానికి సిద్ధం


ప్రారంభానికి సిద్ధంగా ఉన్న సచివాలయ భవనం

రాజాం: మండలంలోని అంతకాపల్లి గ్రామంలో గ్రామ సచివాలయ భవన సముదాయాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. గ్రామ సచివాలయ భవనంతో పాటు రైతుభరోసా కేంద్రం, వైఎస్సార్ విలేజ్ క్లినిక్ భవనాలు మూడింటినీ ఒకేచోట నిర్మించారు.

రాజన్నా.. నీవు శాశ్వతం....


బొబ్బిలి: కోనేటి గట్టు వద్ద వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శంబంగి


రాజాం: వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కంబాల జోగులు


సంతకవిటి: మండల పరిషత్ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జెడ్పీ వైస్-చైర్మన్ ఎస్.జగన్మోహనరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు


రాజాం: పట్టణంలోని మాధవ బజార్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే కంబాల జోగులు, పార్టీ నాయకులు


రేగిడి: ఎంపీడీఓ కార్యాలయం వద్ద వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పిస్తున్న ఎంపీపీ దార అప్పలనరసమ్మ, వైస్ ఎంపీపీ టి.అచ్చెన్నాయుడు, పార్టీ నాయకులు


రాజాం సిటీ: మారెడుబాకలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న వైస్ ఎంపీపీ యాలాల వెంకటేష్, గ్రామస్తులు

ప్రజల హితం కోరేవాడు జననేత అవుతాడు.. అపర భగీరథుడిగా, పేదవాడి ప్రాణాలు కాపాడే డాక్టర్‌గా పేరుగాంచిన వైఎస్ రాజశేఖరరెడ్డి జన హృదయ నేతగా ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నాడు. బీడు భూములను సస్యశ్యామలం చేసిన ధీరుడు.. సంక్షేమాన్ని ప్రజల చెంతకు చేర్చిన మహానుభావుడు.. అటువంటి మహామనిషి భౌతికంగా దూరమైనా, ప్రజల మనస్సుల్లో.. తలపుల్లో నిత్యం కదలాడుతూనే ఉంటాడు. శనివారం రాజన్న వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజన్న పేరును స్మరించుకుంటూ పలు సేవాకార్యక్రమాలు చేపట్టారు.

– బొబ్బిలి/రాజాం నెట్‌వర్క్


బొబ్బిలి: తారక రామా కాలనీలో దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శంబంగి, మున్సిపల్ చైర్మన్


బాడంగి: వైఎస్సార్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న ఎంపీపీ భోగి గౌరి, జెడ్పీటీసీ సభ్యుడు పెద్దింటి రామారావు, తదితరులు


రామభద్రపురం: వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, జెడ్పీటీసీ సభ్యురాలు అప్పికొండ సరస్వతి, తదితరులు


తెర్లాం: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు నర్సుపల్లి బాబ్జీరావు, ఉమాలక్ష్మి, తదితరులు


వంగర: బస్టాండ్ ఆవరణంలోని వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎంపీపీ సురేష్‌ముఖర్జీ, పార్టీ నాయకులు

యూహెచ్‌సీ నిర్మాణం పరిశీలన

రాజాం: పట్టణంలోని ఆదర్శనగర్, డోలపేట ప్రాంతాల్లో నిర్మించిన అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవనాలను మున్సిపల్ శాఖ విశాఖపట్నం పబ్లిక్ హెల్త్ ఎస్ఈ పి.గణపతిరావు శనివారం పరిశీలించారు. పనుల నాణ్యతపై ఆరాతీశారు. అనంతరం పట్టణంలోని పలువార్డుల్లో 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపడుతున్న సీసీరోడ్లు, మురుగుకాలువల నిర్మాణాలను పరిశీలించారు. కంచరాం వద్ద జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలు, మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ డీటీవీ కృష్ణారావు, ఏఈలు పి.వెంకట్, భాగ్యలక్ష్మి ఉన్నారు.


రాజాంలో యూపీహెచ్‌సీని పరిశీలిస్తున్న ఎస్ఈ గణపతిరావు, అధికారులు

తాగునీటి ట్యాంక్ పరిశీలన

రేగిడి: మండలంలో నాగావళి నది నుంచి నీటిని రాజాం పట్టణానికి సరఫరా చేస్తున్న రేగిడి హెడ్ వాటర్ ట్యాంక్ పనులను మున్సిపల్ శాఖ విశాఖపట్నం పబ్లిక్ హెల్త్ ఎస్ఈ పి.గణపతిరావు శనివారం పరిశీలించారు. ట్యాంకు మోటార్ల కండీషన్‌పై ఆరాతీశారు. విద్యుత్ సరఫరాను, జనరేటర్ సదుపాయాన్ని పరిశీలించారు. ప్రజలు తాగునీరు సరఫరాలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట రాజాం మున్సిపల్ ఏఈలు పి.వెంకట్, భాగ్యలక్ష్మి ఉన్నారు.

పక్కాగా అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ

- సీడీపీఓ కె.రాజ్యలక్ష్మి

తెర్లాం: అంగన్‌వాడీ కేంద్రాలను పక్కాగా నిర్వహించాలని ఐసీడీఎస్ బాడంగి పీఓ కె. రాజ్యలక్ష్మి అన్నారు. మండలంలోని చిన పాలవలస, పెద పాలవలస, జె.కొత్తవలస, కాలంరాజుపేట అంగన్‌వాడీ కేంద్రాలను శనివారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేసి, కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో తెర్లాం, పెరుమాళి సెక్టార్ సూపర్‌వైజర్ ఉషారాణి ఉన్నారు.


కాలంరాజుపేట అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారికి ఐరన్ సిరప్ వేయడాన్ని పరిశీలిస్తున్న సీడీపీఓ రాజ్యలక్ష్మి

ప్రతి ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ కీలకం

- సీనియర్ సివిల్ జడ్జి ఎం.బాబు

రాజాం సిటీ: జీవితంలో ప్రతి ఒక్కరికీ విద్యార్థి దశ కీలకమని రాజాం సీనియర్ సివిల్ జడ్జి ఎం.బాబు అన్నారు. స్థానిక భాష్యం పాఠశాలలో శనివారం న్యాయఅవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలికలు సమయస్ఫూర్తితో నడచుకోవాలని, ప్రమాదాలను ముందే పసిగట్టి అప్రమత్తం కావాలన్నారు. అలాగే విద్యార్థులు గుడ్‌టచ్ బ్యాడ్‌టచ్‌పై అవగాహన కలిగి ఉండాలని, సోదరభావంతో మెలగాలని సూచించారు. మంచి చెడులపై అవగాహన పెంచుకోవడంతో పాటు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకొని వాటిని చేరుకునేందుకు కృషిచేయాలన్నారు. బాలల హక్కుల పరిరక్షణకు అనేక చట్టాలు ఉన్నాయని, వాటిని తెలుసుకుని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి పీఎస్‌వీబీ కృష్ణసాయితేజ, న్యాయవాదులు ఆర్.విజయ్‌కుమార్, సీహెచ్ శ్యాంప్రసాద్, ఎం.శ్రీనివాసరావు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల కార్యదర్శి బీవీ అచ్యుత్‌కుమార్, బి.హేమలత, ప్రిన్సిపాల్ ఎం.నాగరాజు, ఏఎస్సై అల్లు లక్ష్మునాయుడు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి ఎం.బాబు

సందర్శన

బాడంగి: మండలంలోని వాడాడ జిల్లా పరిషత్ హైస్కూల్‌ను బొబ్బిలి డిప్యూటీ డీఈఓ పి.బ్రహ్మాజీరావు శనివారం సందర్శించారు. ముందుగా నాడు – నేడు నిధులతో చేపట్టిన అదనపు భవనాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారి సామర్థ్యాలను అంచనా వేశారు. పరిశీలనలో ఆయన వెంట హెచ్‌ఎం సుందరరావు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ హైస్కూల్‌లో..

బొబ్బిలి: గొల్లపల్లి వేణుగోపాల మున్సిపల్ హైస్కూల్‌లో జరుగుతున్న యోగా, మెడిటేషన్ తరగతులను డిప్యూటీ డీఈఓ బ్రహ్మాజీరావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల నైపుణ్యాలను ఉపాధ్యాయులు తరచూ గుర్తించాలన్నారు. హెచ్‌ఎం వి. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.


బాడంగి: విద్యార్థుల పఠనా సామర్థ్యాన్ని పరీక్షిస్తున్న డిప్యూటీ డీఈఓ బ్రహ్మాజీరావు

మద్యానికి దూరం..

బొబ్బిలి: ప్రతి ఒక్కరూ మద్యానికి దూరంగా ఉండాలని ఎస్ఈబీ సీఐ ఆర్. జైభీమ్ అన్నారు. మండలంలోని మోసూరువలసలో సారా నివారణపై ఆపరేషన్ పరివర్తన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సారా తాగడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు.

విద్యార్థులతో క్రాఫ్ట్ కృత్యాలు

రాజాం: ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న 'నో బ్యాగ్ డే' కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు విద్యార్థులతో వివిధ కృత్యాలు చేయిస్తూ వారిలో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీస్తున్నారు. మండలంలోని పెనుబాక యూపీ పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడు కె.మధుసూదనరావు శనివారం విద్యార్థులతో గ్రీటింగ్ కార్డులు, ఇన్విటేషన్ కార్డులను తయారు చేయించారు. ఆయా కార్డులను ఆకట్టుకునేలా ఎలా రూపొందించాలో వివరించారు.


విద్యార్థులతో గ్రీటింగ్ కార్డులు తయారుచేయిస్తున్న ఉపాధ్యాయుడు

పాములవలసలో పారిశుధ్య పనులు

తెర్లాం: మండలంలోని పాములవలసలో సర్పంచ్ చప్ప సుధ ఈశ్వరరావు ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఎంపీడీఓ శంబంగి రామకృష్ణ, ఈఓపీఆర్డీ ఆర్.రాంబాబు ఆదేశాల మేరకు గ్రామంలోని వీధి కాలువల్లో పూడికతీత పనులు చేపడుతున్నారు. పనులను పంచాయతీ కార్యదర్శి అప్పలనాయుడు పర్యవేక్షిస్తున్నారు.

సిమెంట్ బెంచీల ఏర్పాటు

తెర్లాం: మండలంలోని గొలుగువలస గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు బలగ అచ్యుతం మాస్టారు తన సొంత నిధులతో గొలుగువలస జంక్షన్‌లో నాలుగు సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేశారు. రూ. 12 వేలతో బెంచీలు ఏర్పాటు చేశానని మాస్టారు తెలిపారు. కార్యక్రమంలో గొలుగువలస, చిన గొలుగువలస గ్రామాల ప్రజలు, పెద్దలు పాల్గొన్నారు.

పథకాలు పారదర్శకంగా అందించాలి


సచివాలయ రికార్డులు తనిఖీ చేస్తున్న ఎంపీడీఓ శ్రీనివాసరావు

వంగర: అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలని ఎంపీడీఓ వావిలపల్లి శ్రీనివాసరావు సూచించారు. మండలంలోని అరసాడ సచివాలయాన్ని శనివారం తనిఖీ చేశారు. అనంతరం గ్రామంలో పింఛన్ల పంపిణీని పరిశీలించారు. గ్రామ వలంటీర్ల ద్వారా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి సంక్షేమ పథకాలు అందించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు.

గ్రంథాలయం ప్రారంభం


గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ రాజాపు భూపతి

సంతకవిటి: మండలంలోని మిర్తివలస గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రంథాలయాన్ని సర్పంచ్ రాజాపు భూపతి శనివారం ప్రారంభించారు. గ్రామానికి చెందిన పొన్నాడ అప్పలనరసమ్మ, చిన్నవాడుల జ్ఞాపకార్థం వారి కుమారులు వరహానరసింహులు, తిరుపతి, రమణారావు ఈ గ్రంథాలయాన్ని నిర్మిచినట్లు సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాజాపు రమణ, మాజీ ఎంపీటీసీ రాజాపు పాపినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి


మహిళలకు అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

రేగిడి: మహిళలు ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రేగిడి పీహెచ్‌సీ వైద్యాధికారి అసిరినాయుడు సూచించారు. మండలంలోని లచ్చారాయపురం గ్రామంలో శనివారం మహిళలకు, కిశోర బాలికలకు ఆరోగ్యం పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ.. రక్తహీనతకు గురికాకుండా ఉండేందుకు గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం పౌష్టికాహారం అందిస్తోందని, వాటిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఎం టి.మంగమ్మ, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ 95 శాతం పూర్తి


రేగిడి: వన్నలిలో విభిన్న ప్రతిభావంతునికి పింఛన్ అందజేస్తున్న వలంటీర్


సంతకవిటి: పింఛన్ డబ్బులు అందజేస్తున్న మాజీ ఎంపీపీ కేసరి


రాజాం సిటీ: క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల అర్హతలు పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి

రేగిడి: మండలంలో వైఎస్సార్ సామాజిక పింఛన్ల పంపిణీ శనివారం నాటికి 95 శాతం పూర్తయిందని ఎంపీడీఓ బి.నాగమణి తెలిపారు. మిగిలిన వారికి ఆదివారం నాడు పింఛన్లు అందించనున్నట్లు చెప్పారు. గ్రామ వలంటీర్లు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ నగదు పంపిణీ చేస్తున్నారు.

సంతకవిటి: మండలంలోని శ్రీహరినాయుడుపేటలో కొత్తగా పింఛన్ మంజూరైన లబ్ధిదారులకు మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు గంట్రేటి కేసరి శనివారం పింఛన్ డబ్బులు పంపిణీ చేశారు.

పింఛన్ల తనిఖీ

రాజాం సిటీ: మున్సిపాలిటీ పరిధిలో కొత్తగా మంజూరైన పింఛన్లను ప్రత్యేకాధికారి సుధాకర్ శనివారం పరిశీలించారు. పలువార్డుల్లో పర్యటించి లబ్ధిదారుల అర్హతలపై ఆరాతీశారు. అర్హులకు పింఛన్లు అందించనున్నట్లు చెప్పారు. ఆయనతో పాటు మున్సిపల్ మేనేజర్ ఎంవీ నాగరాజు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

అభివృద్ధి పనులపై దృష్టి సారించండి

రాజాం సిటీ: మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలని మండల ప్రత్యేకాధికారి సుధాకర్ అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, సచివాలయ ఉద్యోగులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. శాఖల వారీగా అభివృద్ధి పనుల వివరాలను అడిగితెలుసుకున్నారు. సచివాలయాల ద్వారా అందుతున్న సేవలపై ఆరాతీశారు. సేవలు సక్రమంగా అందడం లేదని ప్రజల నుంచి ఫిర్యాదులు అందితే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణవాసులకు తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బాసూరి శంకరరావు, మున్సిపల్ కార్యాలయ మేనేజర్ ఎంవీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమానికి పెద్దపీట

- ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, జెడ్పీటీసీ సభ్యురాలు అప్పికొండ సరస్వతి

రామభద్రపురం: ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, జెడ్పీటీసీ సభ్యురాలు అప్పికొండ సరస్వతి అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో కొత్తగా మంజూరైన వైఎస్సార్ పెన్షన్‌దారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కులం, మతం, రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందజేస్తున్నారని తెలిపారు. గతంలో జన్మభూమి కమిటీలు సిఫార్సు చేసిన వారికి మాత్రమే పథకాలు అందేవని, నేడు ఆ పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రమామణి, జేసీఎస్ మండల కన్వీనర్ చింతల సింహాచలంనాయుడు, సచివాలయ కన్వీనర్ నాగిరెడ్డి కామేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు నగదు అందజేస్తున్న ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, జెడ్పీటీసీ సభ్యురాలు అప్పికొండ సరస్వతి

సచివాలయ భవనాల నిర్మాణం పూర్తిచేయాలి

రేగిడి: మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ సచివాలయ భవన నిర్మాణ పనులు పూర్తిచేయాలని మండల ప్రత్యేకాధికారి ఎ.కళ్యాణచక్రవర్తి ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పలుశాఖల అధికారులతో శనివారం సమీక్షించారు. పంచాయతీల వారీగా సచివాలయ భవనాలు, ఆర్బీకేలు, వెల్‌నెస్ సెంటర్ల నిర్మాణంపై ఆరాతీశారు. గ్రామాల వారీగా జగనన్న ఇళ్ల నిర్మాణాల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. నిర్మాణాలు వేగవంతం అయ్యేలా చూడాలన్నారు. శాఖల వారీగా గ్రామాల్లో అభివృద్ధిపై ఆరాతీశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నాగమణి, ఎంఈఓ ఎంవీ ప్రసాదరావు, పీఆర్‌జేఈ రామకృష్ణ, ఏపీఓ మంగమ్మ, ఏపీఓ ఎస్.హరనాథరావు తదితరులు పాల్గొన్నారు.


వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మండల ప్రత్యేకాధికారి కళ్యాణచక్రవర్తి